నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**ఎకనామిక్ ఫ్రీడమ్ రిపోర్ట్**

ఢిల్లీకి చెందిన సెంటర్ ఫర్ సివిల్ సొసైటీ, కెనడాకు చెందిన ఫ్రేజర్ ఇన్‌స్టిట్యూట్ కలిసి రూపొందించిన 'ఎకనామిక్ ఫ్రీడమ్ ఆఫ్ ది వరల్డ్-2021' యాన్యువల్ రిపోర్ట్‌ను సెప్టెంబర్ 21న విడుదల చేశారు. దీనిలో 165 దేశాల్లో సింగపూర్ అగ్రస్థానంలో ఉండగా, భారత్ 87వ స్థానంలో ఉంది. భారత్ గతేడాది 86వ స్థానంలో నిలిచింది.

nipuna
Every Wednesday Free Supplement
03.
3 జనవరి 2024
పేజీలు 8

# అంతర్జాతీయం

**ఫతా**

- ధ్వని కంటే 15 రెట్లు ఎక్కువ వేగం ఉండే హైపర్‌సోనిక్ క్షిపణిని రూపొందించినట్లు జూన్ 6న ఇరాన్ ప్రకటించింది. ఈ క్షిపణికి 'ఫతా' అని పేరు పెట్టారు. ఇది 1400 కి.మీ. దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు.

**ఐరాస భద్రతామండలి**

- ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో తాత్కాలిక సభ్యదేశాలుగా రెండేండ్ల కాలానికి ఐదు దేశాలు జూన్ 6న ఎన్నికయ్యాయి. అల్జీరియా, గయానా, సియెర్రా లియోన్, స్లొవేనియా, దక్షిణ కొరియా 2024 జనవరి 1న బాధ్యతలు స్వీకరించాయి.

**భారత్ తొలగింపు**

- ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ (యూఎన్ ఎస్‌జీ) వార్షిక నివేదిక నుంచి భారత్‌ను యూఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ జూన్ 29న తొలగించారు. బాలలు ఉగ్రవాదం, సాయుధ పోరాటాల వైపు మళ్లకుండా సమర్థవంతంగా చర్యలు తీసుకున్నందుకు భారత్‌ను ఈ జాబితా నుంచి తొలగించారు. 2010 నుంచి భారత్ ఈ నివేదికలో ఉంది.

**ఐరాసలో యోగ దినోత్సవం**

- ఐక్యరాజ్య సమితిలో జూన్ 21న నిర్వహించిన యోగ దినోత్సవంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ ఐరాస శాంతి పరిరక్షణ మిషన్లలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల స్మారకాన్ని ఐరాస ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనకు 190 దేశాలు మద్దతు తెలిపాయి.



**మెటీయోరాలాజికల్ కాంగ్రెస్**

- ప్రపంచ వాతావరణ సంస్థ (వరల్డ్ మెటీయోరాలాజికల్ ఆర్గనైజేషన్-డబ్ల్యూఎంవో) 12 రోజులు నిర్వహించిన 19వ వరల్డ్ మెటీయోరాలాజికల్ కాంగ్రెస్ జూన్ 2న ముగిసింది. ఈ కాంగ్రెస్‌ను స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ విపత్తులకు సంబంధించిన 50 ఏండ్ల గణాంకాలను విడుదల చేశారు. దీని ప్రకారం 1971 నుంచి 2021 మధ్య భారత్‌లో సంభవించిన 573 ప్రకృతి విపత్తుల్లో 1,98,377 మంది, ప్రపంచ వ్యాప్తంగా సంభవించిన 12 వేల విపత్తుల్లో 20 లక్షల మంది మరణించారు. రూ.35 లక్షల కోట్లకు పైగా నష్టం వాటిల్లింది. అదేవిధంగా ప్రతి 10 మరణాల్లో 9 అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే నమోదవుతున్నాయి.

**సిప్రీ నివేదిక**

- స్వీడన్‌కు చెందిన సిప్రీ (స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) పలు దేశాల అణ్వాయుధాలపై జూన్ 11న ఒక నివేదికను విడుదల చేసింది. ప్రపంచంలోని అణ్వస్త్ర దేశాలైన బ్రిటన్, అమెరికా, చైనా, భారత్, ఇజ్రాయెల్, ఉత్తర కొరియా, రష్యా, పాకిస్థాన్‌ల వద్ద 12,512 అణ్వాయుధాలు ఉన్నాయని ఈ నివేదిక పేర్కొంది. దీనిలో 90 శాతం అమెరికా, రష్యా వద్దే ఉన్నాయి.

**యునెస్కోలో అమెరికా**

- యునెస్కోలో చేరేందుకు అమెరికా అధికారికంగా జూలై 10న అంగీకరించింది. ఆ సంస్థకు బకాయి ఉన్న 60 కోట్ల డాలర్లను చెల్లించనుంది. యునెస్కోలో చైనా ఆధిపత్యం పెరుగుతుండటంతో అమెరికా ఈ నిర్ణయం తీసుకుంది. 2011లో యునెస్కోలోకి పాలస్తీనాను సభ్యదేశంగా తీసుకోవాలనే నిర్ణయానికి వ్యతిరేకంగా, నిధులు నిలిపివేసి, అవినీతి ఆరోపణలు చేసిన అమెరికా 2018లో యునెస్కో నుంచి బయటకు వచ్చింది. 1984లో కూడా అమెరికా యునెస్కో నుంచి బయటకు వచ్చి, 2003లో తిరిగి చేరింది.

**ఐఎన్ఎస్ కిర్పాన్**

- ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి భారత్ వియత్నాంకు ఐఎన్ఎస్ కిర్పాన్ యుద్ధనౌకను బహుమానంగా ఇచ్చింది. ఈ నౌక జూలై 9న వియత్నాం చేరుకుంది.

**ఫ్రాన్స్ నేషనల్ పరేడ్**

- ప్రపంచంలోనే అతిపెద్ద సైనిక కవాతుగా పేరొందిన ఫ్రాన్స్ నేషనల్ డే పరేడ్‌ను జూలై 14న నిర్వహించారు. దీనికి ప్రధాని మోదీ హాజరై గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఫ్రాన్స్ మిలిటరీ పురస్కారాల్లో అత్యున్నతమైన 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లెజియన్ ఆఫ్ హానర్'ను మోదీకి అందజేశారు.

**భారత్-యూఏఈ**

- యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ), భారత్ వాణిజ్య లావాదేవీల్లో స్థానిక కరెన్సీల్లో చెల్లింపులు చేసుకోవడానికి జూలై 15న ఒప్పందం కుదుర్చుకున్నాయి. భారత యూపీఐ (యునైటెడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్)తో యూఏఈ ఇన్‌స్టంట్ పేమెంట్ ప్లాట్‌ఫాం (ఐపీపీ)ని అనుసంధానిస్తారు. దీనివల్ల లావాదేవీల ఖర్చులు, సమయం ఆదా అవుతాయి.

**పావర్టీ ఇండెక్స్**

- గ్లోబల్ మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్-2023 జూలై 18న విడుదలైంది. ఈ నివేదికను యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (యూఎన్‌డీపీ), ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ కలిసి రూపొందించాయి. భారతదేశంలో గత 15 ఏండ్లలో 41.5 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని 2005/2006 సంవత్సరాల్లో జనాభాలో 55.1 శాతం మంది పేదరికంలో ఉండగా, 2019/2021 నాటికి వీరి శాతం 16.4 శాతానికి తగ్గిందని, భారతదేశం పేదరికాన్ని జయించడంలో ముందంజలో ఉందని ఈ నివేదిక పేర్కొంది.

**అత్యంత వేడి నెల**


- యూరోపియన్ యూనియన్‌కు చెందిన వాతావరణ పర్యవేక్షణ సంస్థ కోపర్నికస్ క్లైమేట్ చేంజ్ సర్వీస్ భూమిపై అత్యంత వేడి నెలగా జూలైను ప్రకటించింది. ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా జూలై నెలలో 16.95 డిగ్రీల సెల్సియస్ సగటు ఉష్ణోగ్రత నమోదైంది.

**వరల్డ్ పీస్ ఇండెక్స్**

- ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పీస్ 'వరల్డ్ పీస్ ఇండెక్స్- 2023'ను జూలైలో విడుదల చేసింది. దీనిలో వరుసగా 15వ సారి అత్యంత ప్రశాంత దేశంగా ఐస్‌లాండ్ మొదటి స్థానంలో నిలిచింది. 163 దేశాల ఈ జాబితాలో భారత్ స్థానం 126. గతేడాది కంటే 3.5 శాతం ప్రశాంతత పెరిగిందని నివేదిక పేర్కొంది. ఈ జాబితాలో డెన్మార్క్, ఐర్లాండ్ ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి..

**లూనా-25**

- రష్యా 47 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆగస్టు 11న ప్రారంభించిన చంద్రమండల యాత్ర ఆగస్టు 19న విఫలమయ్యింది. రష్యా అంతరిక్ష ప్రయోగ కేంద్రం వోస్టోక్నీ కాస్మోడ్రోమ్ నుంచి రష్యా స్పేస్ ఏజెన్సీ 'లూనా-25' స్పేస్ క్రాఫ్ట్‌ను చంద్రుని దక్షిణ ధ్రువంపైకి ప్రయోగించింది. అది చంద్రుడిపై దిగడానికి సాంకేతిక సమస్యలు వచ్చి కూలిపోయింది.



**మలబార్ ఎక్సర్‌సైజ్**

- క్వాడ్ దేశాల (భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్) 27వ నౌకాదళ విన్యాసాలైన 'మలబార్ ఎక్సర్‌సైజ్' ఆగస్టు 11 నుంచి 21 వరకు ఆస్ట్రేలియాలోని సిడ్నీలో నిర్వహించారు. దీనిలో భారత స్వదేశీ ఫ్రంట్‌లైన్ యుద్ధనౌకలు, ఐఎన్ఎస్ సహ్యాద్రి, ఐఎన్ఎస్ కోల్‌కతా పాల్గొన్నాయి.

**రేడియో ధార్మిక జలాలు**

- జపాన్‌లోని ఫుకుషిమాదైచీ అణువిద్యుత్ కేంద్రంలో 2011లో సునామీ, భూకంపాల కారణంగా కూలింగ్ వ్యవస్థలు దెబ్బతిని నిరంతరం లీకవుతున్న రేడియో ధార్మిక జలాలను జపాన్ భారీ ట్యాంకుల్లో నిల్వ చేస్తుంది. వాటిని ఆగస్టు 24 నుంచి పసిఫిక్ సముద్రంలోకి విడుదల చేయడం ప్రారంభించింది. ఈ చర్యను అనేక పర్యావరణ సంస్థలతో పాటు చుట్టుపక్కల దేశాలు చైనా, దక్షిణ కొరియాలతో స్వదేశీయుల నుంచి కూడా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి.

**చైనా మ్యాప్**

- చైనా ఆగస్టులో భారతదేశంలోని అరుణాచల్‌ప్రదేశ్, లడఖ్ ప్రాంతాలను తన భూభాగంలోని ప్రాంతాలుగా, దక్షిణ చైనా సముద్ర ప్రాంతంలో 80 శాతం తమదేనని చూపుతూ కొత్త మ్యాపును విడుదల చేసింది. ఈ చర్యను భారత్‌తో సహా ఫిలిప్పీన్స్, దక్షిణ కొరియా, బ్రూనై, తైవాన్, మలేషియా తీవ్రంగా ఖండిస్తున్నాయి.

**బ్రిక్స్ సమావేశం**

- 15వ బ్రిక్స్ సమావేశం దక్షిణాఫ్రికాలోని జొహాన్నెస్‌బర్గ్ వేదికగా ఆగస్టు 22 నుంచి 24 వరకు నిర్వహించారు. ఈ ఏడాది థీమ్ 'బ్రిక్స్ అండ్ ఆఫ్రికా: పార్టనర్‌షిప్ ఫర్ మ్యూచువల్లీ యాగ్జిలరేటెడ్ గ్రోత్, సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్‌క్లూజివ్ మల్టీలేటరలిజమ్'. ఆరు దేశాలను కూటమిలో చేర్చుకోవడం ద్వారా బ్రిక్స్‌ను విస్తరించాలని ఈ సదస్సులో నిర్ణయించారు. దీని ప్రకారం 2024, జనవరి 1 నుంచి ఈజిప్ట్, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈ, ఇథియోపియా, అర్జెంటీనా బ్రిక్స్‌లో సభ్యదేశాలు కానున్నాయి.

**ఆసియాన్-ఇండియా**

- 20వ ఆసియాన్-ఇండియా 2023 సదస్సు, 18వ ఈస్ట్ ఆసియా సమ్మిట్-2023 ఇండోనేషియాలోని జకర్తాలో ఆగస్టులో నిర్వహించారు. ఈ ఏడాది థీమ్ 'ఆసియాన్ మ్యాటర్స్: ఎపిసెంట్రమ్ ఆఫ్ గ్రోత్'. సెప్టెంబర్ 7న ఈ సమావేశంలో మోదీ పాల్గొని ఆసియాన్ కూటమి, భారత్ మధ్య మరింత సహకారం పెంపొందించేందుకు 12 సూత్రాల ప్రతిపాదన చేశారు.



**యునెస్కో గుర్తింపు**

- భారత్‌లోని శాంతినికేతన్, 13వ శతాబ్దానికి చెందిన కర్ణాటకలోని బేలూర్, హళేబీడ్‌లలోని హొయసాల ఆలయాలకు సెప్టెంబర్ 19న యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడాల గుర్తింపు లభించింది. దీంతో భారత్ నుంచి ఈ జాబితాలోకి చేరిన ప్రదేశాల సంఖ్య 42కు చేరింది.

**ఆపరేషన్ అజయ్**

- భారత్ 'ఆపరేషన్ అజయ్' పేరుతో ఒక కార్యక్రమాన్ని అక్టోబర్ 12న నిర్వహించింది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో చిక్కుకున్న భారతీయులను భారత్‌కు తరలించేందుకు చేపట్టిన కార్యక్రమం ఇది.

**వృద్ధుల జనాభా అధికం**

- ఐక్యరాజ్య సమితి జనాభా నిధి (యూఎన్ఎఫ్‌పీఏ), ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ పాపులేషన్ సైన్సెస్ (ఐఐపీఎస్) 'ఇండియా ఏజింగ్ రిపోర్ట్ 2023'ని సెప్టెంబర్‌లో విడుదల చేశాయి. 2046 నాటికి భారతదేశంలో 0-14 ఏండ్లలోపు వారి కంటే వృద్ధుల జనాభా అధికమవుతుందని, ఎక్కువ వయస్సున్న వారి జనాభా అనూహ్యంగా పెరుగుతూ 15 ఏండ్లలోపు పిల్లల సంఖ్య తగ్గిపోతూ ఉండటం వల్ల ఈ శతాబ్ది చివరి నాటికి యువ భారత్ కాస్త వృద్ధ భారత్‌గా మారుతుందని నివేదిక వెల్లడించింది. 60 ఏండ్లు పైబడిన వారి శాతం 2021లో 10.1 శాతం ఉండగా అది 2050 నాటికి 20.8 శాతానికి, 2099 నాటికి 36 శాతానికి చేరుతుందని ఈ నివేదిక అంచనా వేసింది.

**వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్**

- సెప్టెంబర్ 27న విడుదలైన టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రకటించిన 'వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్-2024'లో భారతదేశం నుంచి 91 యూనివర్సిటీలకు స్థానం దక్కింది. ప్రపంచ వ్యాప్తంగా ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ తొలి స్థానంలో నిలవగా, బెంగళూరులోని ఐఐఎస్‌సీ టాప్-250లో నిలిచింది.

**కోజికోడ్, గ్వాలియర్**

- అక్టోబర్ 31 ప్రపంచ నగరాల దినోత్సవం సందర్భంగా 'యునెస్కో సృజనాత్మక నగరాల వ్యవస్థ (యూసీసీఎన్-యునెస్కో క్రియేటివ్ సిటీస్ నెట్‌వర్క్) జాబితాలో సాహిత్య విభాగంలో కోజికోడ్‌కు, సంగీత విభాగంలో గ్వాలియర్‌కు చోటు దక్కింది. సంస్కృతి, సృజనాత్మకత మేళవింపుతో ప్రజలు కేంద్రంగా నగరాలను వినూత్న ప్రణాళికలతో అభివృద్ధి చేస్తున్నందుకు ఈ గౌరవం లభించింది. ప్రస్తుతం యూసీసీఎన్ జాబితాలో 100 దేశాలకు చెందిన 350 నగరాలు ఉన్నాయి.

**బంగ్లాదేశ్-భారత్**

- బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, ప్రధాని మోదీ మూడు చరిత్రాత్మక ప్రాజెక్టులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నవంబర్ 1న ప్రారంభించారు. అవి.. అగర్తల క్రాస్‌బోర్డర్ రైల్ లింక్, ఖుల్నా-మోంగ్లా పోర్ట్ రైల్‌లేన్, మైత్రి సూపర్ థర్మల్ పవర్ ప్లాంట్ యూనిట్-2.

**పోర్టబుల్ డిజాస్టర్ హాస్పిటల్**

- ప్రాజెక్ట్ భీష్మ కింద భారత్ ప్రపంచంలోనే తొలిసారి 'పోర్టబుల్ డిజాస్టర్ హాస్పిటల్'ను తయారు చేసింది. 100 మందికి ఎయిర్ లిఫ్ట్ ద్వారా 48 గంటల పాటు వైద్య సేవలందించే విధంగా ఒక చిన్న పోర్టబుల్ ఆస్పత్రిని ఆరోగ్య మంత్రిత్వ శాఖ, హెచ్ఎల్ఎల్ లైఫ్‌కేర్ సంయుక్తంగా రూపొందించాయి. ఈ ఆస్పత్రిని ఆగస్టులో గుజరాత్‌లోని మెడ్‌టెక్ ఎక్స్‌పోలో ప్రదర్శించారు. దీన్ని మయన్మార్‌కు విరాళంగా ఇవ్వనున్నారు. ఇలాంటి మరో ఆస్పత్రిని నిర్మించి శ్రీలంకకు అందించనున్నారు.



**కార్పాట్-23**

- భారత్-బంగ్లాదేశ్ నౌకాదళాలు సంయుక్తంగా విన్యాసాలు నవంబర్ 7 నుంచి 10 వరకు నిర్వహించాయి. నాలుగో ఎడిషన్ బోంగోసాగర్-23 ద్వైపాక్షిక విన్యాసాలు, ఐదో ఎడిషన్ కార్పాట్-23 సమన్వయ గస్తీ చేపట్టాయి.

**ప్రపంచ విపత్తు సదస్సు**

- ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో నవంబర్ 28 నుంచి డిసెంబర్ 1 వరకు 6వ ప్రపంచ విపత్తు నిర్వహణ సదస్సు (వరల్డ్ కాంగ్రెస్ ఆన్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్-2023) నిర్వహించారు.

**ఐఎంవో ఎన్నికల్లో భారత్ విజయం**

- డిసెంబర్ 1న లండన్‌లో అంతర్జాతీయ సముద్రయాన సంస్థ (ఐఎంవో) మండలి ఎన్నికల్లో భారత్ 167కు 157 ఓట్లు సాధించి మరోసారి మండలికి ఎన్నికయ్యింది. ఐఎంవో అనేది ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ ఇది. ప్రపంచ నౌకాయానం, సముద్ర సంబంధ వాణిజ్య వ్యవహారాలు పర్యవేక్షిస్తుంది ఇది.

**జీ20 శిఖరాగ్ర సమావేశం**

- జీ20 శిఖరాగ్ర సమావేశానికి భారత్ తొలిసారి ఆతిథ్యమిచ్చింది. ఈ సదస్సు ఢిల్లీలోని భారత్ మండపంలో సెప్టెంబర్ 9 నుంచి 10 వరకు నిర్వహించారు. ఈ 18వ సమావేశ థీమ్ 'వసుధైవ కుటుంబకం (ఒక వసుధ భూమి), ఒకే కుటుంబం, ఒకటే భవిత-ది వరల్డ్ ఈజ్ వన్ ఫ్యామిలీ)'. ఈ సమావేశంలో ఆఫ్రికన్ యూనియన్ జీ20లో శాశ్వత సభ్యదేశ హోదా పొందడంతో ప్రస్తుతం ఈ కూటమి జీ21 దేశాల కూటమిగా మారింది. అయితే అధికారికంగా జీ21గా పేరుమార్చడాన్ని ప్రతిపాదించలేదు. ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరప్ ఎకనామిక్ కారిడార్, గ్లోబల్ బయోఫ్యూయల్ అలయన్స్, న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు ఏకగ్రీవ ఆమోదం పొందడం వంటి కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి.




మిగతా 6వ పేజీలో...